భవనాల పంచాయితీ..

అద్దె భవనాల్లోనే కొత్త జీపీల కార్యకలాపాలు

- అసంపూర్తిగా పాత పంచాయతీ భవన నిర్మాణాలు
- ఇబ్బందుల్లో సిబ్బంది, ప్రజలు


సగంలో నిలిచిపోయిన సాలెబంజర పంచాయతీ భవన నిర్మాణం

కొణిజర్ల: గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా గుర్తించి 500 పైన ఓటర్లు ఉన్న హ్యాబిటేషన్లను కూడా పంచాయతీలుగా ప్రకటించి ఎన్నికలు నిర్వహించింది. కొత్త సర్పంచ్‌లు వచ్చినా పంచాయతీ కార్యాలయాలకు భవనాలు లేక అద్దె భవనాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. ఐదేళ్లలో కొత్త పంచాయతీలకు భవనాలు మంజూరు చేస్తామని నాటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ అమలుకు మాత్రం నోచుకోలేదు. సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తయి దాదాపు ఏడాది కావస్తున్నా మళ్లీ కొత్తగా పంచాయతీలకు ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నప్పటికీ పంచాయతీలకు కార్యాలయ భవనాలు లేక అటు పంచాయతీ కార్యదర్శులు, ఇటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పాత పంచాయతీలదీ అదే పరిస్థితి..

మండలంలో పాత పంచాయతీల పరిస్థితి కూడా ఏమంత తీసికట్టుగా లేదు. సాలెబంజరలో 2014లో మంజూరైన భవనం నేటికీ పూర్తి కాలేదు. గుబ్బగుర్తిలో అసంపూర్తి భవనంలో పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తున్నారు. రామనరసయ్య నగర్ మల్లుపల్లి, తుమ్మలపల్లి , చిన్నమునగాల పంచాయతీల్లో ఇటీవల ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో పనులు మొదలుపెట్టారు. మెకాలకుంట, లక్ష్మీపురం, అంజనాపురం గ్రామాలకు ఐటీడీఏ నిధులతో పంచాయతీ భవనాల నిర్మాణాలు మంజూరైన అవి ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. కొత్తగా ఏర్పడ్డ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

భారంగా అద్దెలు..

మండలంలో మొత్తం 27 పంచాయతీలున్నాయి. వీటిలో రాజ్యాతండా, బోడియాతండా, అన్నవరం, కొత్త కాచారం, లక్ష్మీపురం, మెకాలకుంట, అంజనాపురం, గద్దలగూడెం గ్రామాలను పంచాయతీలుగా గుర్తించారు. ఈ పంచాయతీలలో ఐదేళ్ల పాటు సర్పంచులు అద్దె భవనాల్లోనే కార్యకలాపాలు నిర్వహించారు. పంచాయతీలకు పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ట్రాక్టర్లు గత ప్రభుత్వం మంజూరు చేయగా వాటి ఈఎంఐలతో పాటు పంచాయతీ భవనాలకు అద్దె చెల్లించే భారం కూడా అప్పటి సర్పంచ్‌లపై పడింది. రాజ్యాతండా, అన్నవరం, కొత్తకాచారం, మెకాలకుంట గ్రామాలలో అద్దె భవనాలలో పంచాయతీ కార్యాలయాలు నిర్వహించగా, అంజనాపురంలో గోపాలమిత్ర భవనంలో, లక్ష్మీపురంలో కమ్యూనిటీ హాల్‌లో పంచాయతీ కార్యాలయం నిర్వహించారు.


అద్దె భవనంలో కొనసాగుతున్న రాజ్యాతండా పంచాయతీ కార్యాలయం

ఇబ్బందులు పడుతున్నాం..



మా తండాను కొత్తగా పంచాయతీ చేశారు. పంచాయతీ భవనం కూడా మంజూరయ్యిందని చెప్పి ఐదేళ్లు గడిచినా భవనం నిర్మించలేదు. అద్దె భవనంలోనే ఆఫీస్ పెట్టారు. సమస్యలు చెప్పుకోవడానికి వెళ్దామంటే భవనం లేక సమావేశాలు కూడా నామమాత్రంగా ఏర్పాటు చేస్తున్నారు. సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు.

– తేజావత్ మదన్, మేకలకుంట

నిధులు మంజూరు చేయాలి



మా పంచాయతీ భవన నిర్మాణం చాన్నాళ్ల కిందటే మొదలు పెట్టారు. డబ్బులు సరిపోలేదని మధ్యలోనే ఆపివేశారు. ఒక్క గదిలోనే కార్యాలయం నిర్వహించాం. పదవీ కాలం పూర్తయినా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదు. అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయాలి

– లకావత్ నీల, మాజీ సర్పంచ్, సాలెబంజర

నిర్మాణాలు సాగుతున్నాయి..

మండలంలో చిన్నమునగాల, రామనర్సయ్యనగర్, మల్లుపల్లి, తుమ్మలపల్లిలో పంచాయతీ భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. లక్ష్మీపురం, అంజనాపురం, మెకాలకుంట పంచాయతీలకు ఐటీడీఏ నిధుల ద్వారా భవనాలు మంజూరు అయినట్లు సమాచారం ఉంది. వాటి నిర్మాణం ఎప్పుడు మొదలుపెడతారో సంబంధిత శాఖాధికారులకే తెలుసు, రాజ్యాతండా, గద్దలగూడెంలలో పంచాయతీ భవనాలు లేవు. వాటికి కూడా ప్రతిపాదనలు పంపాం.

– కిషోర్, ఏఈ, పంచాయతీ రాజ్

జర్నలిస్ట్ హత్య అమానుషం..


సత్తుపల్లి: మౌనం పాటిస్తున్న జర్నలిస్టులు

సత్తుపల్లి: ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జర్నలిస్ట్ ముకేష్ చంద్రకర్ హత్య అమానుషమని సత్తుపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మాదిరాజు సుధాకర్ అన్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం సత్తుపల్లి ప్రెస్‌క్లబ్, నేతాజీ జర్నలిస్ట్ మ్యూచ్‌వల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్‌బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మౌనం పాటించి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ.షైబుద్దీన్, భీమిశెట్టి రాము, చీనేని బాలకృష్ణ, తోట కిరణ్, తడికమళ్ల దేవదానం, రామిశెట్టి లక్ష్మణ్‌రావు, జమ్ముల రాజేష్‌రెడ్డి, జోలపల్లి శ్రీనివాస్, కె.సుధాకర్, బల్లెం చిరంజీవి, బొల్లిపోగు సురేష్, బేతి ఆనంద్, బండి యాలాద్రి, కాకర్ల జగన్ పాల్గొన్నారు.

తల్లాడ: జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ తల్లాడలో జర్నలిస్టులు అంబేడ్కర్, మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుడిపల్లి నారాయణ, గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్‌కుమార్, మోదుగు జయరాజు, గొడ్ల బాబురావు, నరసింహాచారి, చలపతిగౌడ్, మెహరాజ్, శేషగిరిరావు, లాజర్, నారపోగు ప్రసాద్, నరసింహారావు, బోనాసి శ్రీనువాసరావు, చిన్న యేసు, దారెల్లి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు

సత్తుపల్లిరూరల్: రేజర్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవచన కర్త నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య 22వ పాశురాన్ని భక్తులకు వివరించారు.

సత్తుపల్లిటౌన్: ధనుర్మాస వ్రతంలో భాగంగా పట్టణంలోని గీతామందిరంలో గల శ్రీపార్థసారథిస్వామివారి ఆలయంలో మంగళవారం బృందావనం పాశురం సందర్భంగా శ్రీకృష్ణుడిని అలంకరించి పూజలు నిర్వహించారు. పాశురాన్ని అర్చకులు చైతన్యస్వామి వివరించారు. అనంతరం విష్ణుసహనామ పారాయణం చేశారు. ఆలయ నిర్వాహకులు కొత్తూరు రాజా, ఏపూరి పురుషోత్తం, రాఘవయ్య, సత్యావతి, లక్ష్మి, శారద పాల్గొన్నారు.


సత్తుపల్లిరూరల్: పూజల్లో పాల్గొన్న భక్తులు


సత్తుపల్లిటౌన్: బృందావనంలో కృష్ణుడికి పూజలు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

వైరా: ప్రతీ వాహనదారుడికి తప్పకుండా లైసెన్స్ ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వైరా అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ రవిచంద్ర అన్నారు. మంగళవారం వైరా ఎంవీఐ కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వారికి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని రోడ్డు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించారు. సిబ్బంది బడేసాహెబ్, ప్రసాద్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి: రోడ్డు ప్రమాదాలను నివారించటం ప్రతీ ఒక్కరి బాధ్యతని ఎస్సై ఎస్.రాజారం అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ప్రమాదం సంభవించినప్పుడు క్షతగాత్రునికి అందించాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు.


వైరా: అవగాహన కల్పిస్తున్న ఏఎంవీఐ రవిచంద్ర

కల్లూరు: రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యతని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం యు.రాజ్యలక్ష్మి అన్నారు. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈఓ నివేదిత, సిబ్బంది కిన్నెర ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కారేపల్లి: అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజారం


కల్లూరు: మాట్లాడుతున్న డీఎం రాజ్యలక్ష్మి

పోలీస్‌స్టేషన్‌లో కంటి పరీక్షలు


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ముదిగొండ: ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఖమ్మంలోని మ్యాక్సివిజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యులు నిర్వహించిన కేంద్రాన్ని సీఐ మురళి ప్రారంభించారు. కంటి పరీక్షలు చేసి, మందులు, ఐడ్రాప్స్ అందజేశారు. ఎస్సైలు నరేష్, అనంతరాములు, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహారావు, భాస్కర్‌రావు, కానిస్టేబుళ్లు తుడుమ్ వెంకన్న, లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

సత్తుపల్లి: సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందెం, జూదం, పేకాట నిర్వహిస్తే సహించమని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సత్తుపల్లి పట్టణ సీఐ టి.కిరణ్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కోడికత్తులు తయారీ, కత్తులు కట్టేవారు గతంలో కోడిపందెలు నిర్వహించిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. కోడి పందేలు నిర్వహించకుండా మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు.

పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలి

కొణిజర్ల: కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల అస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి 24 గంటల వైద్య సౌకర్యాన్ని కలిపించాలని సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ యర్రా బాబు డిమాండ్ చేశారు. మంగళవారం కొణిజర్లలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రామనరసయ్యనగర్‌లో వయసుతో సంబంధం లేకుండా ఏదో ఒక వ్యాధితో బాధ పడుతున్నారని తక్షణమే గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కూలీల వేతనాలు పెంపు

తల్లాడ: తల్లాడలో పనిచేస్తున్న పత్తి, మిర్చి కాంటాల కార్మికుల వేతనాలను 11 శాతం పెంచినట్లు ప్రగతి శీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి డి.శ్రీనువాసరావు అన్నారు. తల్లాడలో మంగళవారం వ్యాపార వాణిజ్య ప్రతినిధులు, సంఘం ప్రతినిధుల నడుమ చర్చల్లో ఈ అంగీకారానికి వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా హమాలీలు విజయోత్సవ ప్రదర్శన నిర్వహించారు. దగ్గుల శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మైలారపు కృష్ణారావు, తోట మురళి, నాగేశ్వరరావు, నంబూరి నరేష్, తోట శ్రీను, వెంకటేశ్వర్‌రావు, షేక్ లాల్‌మియా, నాగుల్‌మీరా, నాగేశ్వరరావు, వెంకన్న, రాఘవరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే రాగమయి


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. తల్లాడ మండలంలోని 27 గ్రామాల్లో 97 మందికి మంజూరైన రూ.35 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె మంగళవారం అన్నారుగూడెం, మల్లవరం, తల్లాడ, బిల్లుపాడు, గోపాలపేట, నారాయణపురం తదితర గ్రామాల్లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26నుంచి రేషన్ కార్డులు, రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పంచాయతీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిచేలా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమాల్లో తహసీల్దార్ వనజ, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ శ్రీదేవి, ఏపీఓ కోటయ్య, ఈఓ కృష్ణారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుదాకర్, నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దుండేటి వీరారెడ్డి, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, దీవెల కృష్ణయ్య, దిరిశాల నరసింహారావు, అడపా అనిల్, సామినేని రామప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి..

ఎంపీ ప్రియాంకగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు రమేష్ బిదూరీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే రాగమయి డిమాండ్ చేశారు. తల్లాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ త్యాగాల కుటుంబం నుంచి వచ్చి ప్రజల కోసం పనిచేస్తున్న ప్రియాంకగాంధీపై మహిళ అనే గౌరవం లేకుండా అవమానించడం సరికాదన్నారు. కాగా, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఎనలేని నష్టం జరగగా నోరు మెదపని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఇప్పుడు రైతులపై సవతతల్లి ప్రేమ చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. తల్లాడ సొసైటీలో 743 మంది రైతులకు రూ.42 లక్షలు నష్టం జరిగినప్పుడు, ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసినప్పుడు ఎందుకు మాట్లాడలేదో చెప్పాలని సూచించారు.

భూముల సమగ్ర సర్వే చేపట్టాలి


మాట్లాడుతున్న రాంబాబు

ఏన్కూరు: ప్రభుత్వం అమల్లోకి తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా భూముల సమగ్ర సర్వే చేయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూభారతి చట్టంలో తొలి ప్రాధాన్యత సర్వేకు ఇవ్వాలని, ప్రతీ రైతుకు భూ ఆధార్‌కార్డు జారీ చేయాలన్నారు. కౌలురైతులకు గుర్తింపునకు గ్రామసభలు నిర్వహించి సబ్సిడీ, పంట నష్టపరిహారం, బ్యాంకు రుణాలు అందించాలని కోరారు. నాయకులు డి.నాగేశ్వరావు, నండూరి శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, ఇటికాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

వేమన పద్యాలతో విలువలు

సత్తుపల్లిటౌన్: వేమన పద్యాలు నైతిక, మానవీయ విలువలు, మాతృభాషపై మమకారాన్ని పెంపొందిస్తాయని ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం వేమన ఫౌండేషన్ ఆధ్వర్యాన వేమన జయంతిని పురస్కరించుకుని సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయం విద్యాలయంలో పద్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రశంసాపత్రాలు, వేమన పుస్తకాలు బహుమతులుగా అందించారు. ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సాధారణ ప్రసవాలు

చింతకాని: ప్రభుత్వ ఆసత్రుల్లోనే సాధారణ ప్రసవాలు జరిగే విధంగా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, సాయికుమార్, సీహెచ్ఓ వీరేందర్, హెల్త్ సూపర్‌వైజర్లు కృష్ణారావు, రేచల్‌రాణి, నాగేశ్వరరావు, వైద్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కమిటీలు ఏర్పాటుచేయాలి

వైరా: తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ రివ్యూ సమావేశం మంగళవారం వైరాలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అన్ని మండలాల్లో కమిటీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట లోకేష్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఉన్న మండల కమిటీలను అసెంబ్లీ నియోజకవర్గ కమిటీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించి నియామక పత్రాలు అందజేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పరకాల విజయకుమారి, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల పోతురాజు, సుదర్శన్, సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్‌కుమార్, ట్రెజరర్ కిరణ్, వర్మ, నరసింహారావు, బాబు, ప్రసాద్, రాము, ఉమారావు, వెంకటరావు ఉన్నారు.

10న ఎమ్మెల్యే కార్యాలయ ముట్టడి

వైరా: ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఆశా వర్కర్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 10న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు సీఐటీయూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామరావు తెలిపారు. మంగళవారం ఆశా డే సందర్భంగా వైరా పీహెచ్‌సీలో సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆశా వర్కర్లు సుజాత, రేణుక, గీత, అమృత, ప్రమీల, హైమావతి, రజిని, ఆదికుమారి, విజయ ఉన్నారు.

ప్రతిజ్ఞ సందేశాన్ని పాటించాలి

కల్లూరురూరల్: విద్యార్థుల్లో దేశభక్తి, సోదర భావం పెంపొందించడానికి పైడిమర్రి వెంకట సుబ్బారావు ప్రతిజ్ఞ రాశారని, ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ సందేశాన్ని పాటించాలని రచయిత రాంప్రసాద్ అన్నారు. ప్రతిజ్ఞను పాఠ్యపుస్తకాలలో చేర్చి 60 ఏళ్లయిన సందర్భంగా మండలంలోని చెన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం పి.మధు, డి.శిరీష, విద్యార్థులు ఉన్నారు.

నిర్వాసితుల ఇళ్ల స్థలాల సర్వే

కారేపల్లి: కారేపల్లిలోని పాత శివాలయం వీధిలో ప్రభుత్వం కేటాయించిన ఖాళీ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదల ఇళ్లను మంగళవారం సింగరేణి ఆర్ఐ–1 నరసింహారావు పరిశీలించారు. డోర్నకల్ నుంచి వయా కారేపల్లి రైల్వేజంక్షన్ మీదుగా కొత్తగూడెం వరకు వెళ్తున్న డబ్లింగ్ రైల్వే లైన్‌లో పాతశివాలయం వీధిలోని పలు ఇళ్లు కోల్పోతుండటంతో ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల వివరాలను సేకరించారు. నష్టపరిహారం చెల్లించే విధంగా అధికారులతో చర్చలు జరిపినట్లు ఆయన వివరించారు. తురక నారాయణ, తొగర శ్రీను, సోమందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యూనియన్‌లో చేరండి

కల్లూరు: ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు ట్రేడ్ యూనియన్‌లో చేరి ఐకమత్యాన్ని చాటుకోవాలని ఎలక్ట్రీషియన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధర్నాశి బాలరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ 40 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య, మండల అధ్యక్షుడు జూపూడి జయరాజు, ఉపాధ్యక్షులు ధర్నాశి కరుణాకర్ రావు, కమిటీ బాధ్యులు రవి, చారి, ఎస్‌కే మోషన్ బాష, నందిగం శ్రీహరి, గుండ్ల బాలాజి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కొణిజర్ల: తనికెళ్ల సమీపంలోని తెలంగాణ మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి మస్తాన్ అన్నారు. మంగళవారం సంఘం నాయకులు మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులను కలిసి సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ... అద్దె భవనం కావడంతో విద్యార్థులు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాయకులు రవి, సంపత్, కిరణ్, సాగర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

బోనకల్/కొణిజర్ల/చింతకాని: గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు, పరీక్ష సామగ్రి, స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సొసైటీ అందజేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.


బోనకల్‌లో..


కొణిజర్లలో..


చింతకానిలో..

క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న భట్టి విక్రమార్క

మధిర: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మధిర పట్టణంలో ఈనెల 12న నిర్వహించనున్న ముగ్గుల పోటీల కరపత్రాలను స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. సుందరయ్య నగర్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణ మెస్ రోడ్డులో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, కౌన్సిలర్లు మల్లాది వాసు, సవిత దంపతులు తెలిపారు. డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, గద్దం రమేష్, పాటిబండ్ల సత్యంబాబు, నాగరాజు, మోదుగు బాబురావు, రామకోటయ్య పాల్గొన్నారు.

యువసేవా సమితికి అభినందన

సత్తుపల్లిరూరల్: యువసేవా సమితి ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మంగళవారం అభినందించారు. హైద్రాబాద్‌లో సేవా సమితి నిర్వాహకులు షబ్బీర్ అలీని కలిసి కార్యక్రమాలను వివరించారు. జొన్నలగడ్డ రాజు, నితిన్, సాయికుమార్ పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వైరారూరల్: మండలంలోని ముసలిమడుగులోని గిరిజన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన బ్యాక్‌లాగ్ సీట్ల ప్రవేశాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు ఆన్‌లైన్ దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డి. మాధవీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కుల, ఆదాయ, జనన ధృవీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆధార్ కార్డు తీసుకుని సమీప నెట్ సెంటర్లలో ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులకు చివరి తేదీ ఫిబ్రవరి 1 కాగా ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తునట్టు పేర్కొన్నారు.

శ్మశానవాటిక పరిశీలన

మధిర: మధిర పట్టణంలోని వైరా నది పక్కన ఉన్న హిందూ శ్మశాన వాటిక స్థలాన్ని మంగళవారం సర్వే అధికారులు పరిశీలించారు. శ్మశానవాటిక స్థలాన్ని కొంతమంది ఆక్రమించారని ఇటీవల ఆరోపణలు రావడంతో జిల్లా సర్వేయర్ వెంకట్రావు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వే చేసి ఆక్రమణలు వెలికి తీస్తామన్నారు. సర్వేయర్ ఉషారాణి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

కొణిజర్ల: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐయూకేఎస్ వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని తీగలబంజరలో ధర్నాకు సంబంధించిన పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాగుభూములన్నింటికీ రైతు భరోసా ఒక్కసారే ఇవ్వాలన్నారు. నాయకులు నునావత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి

ముదిగొండ: అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు, దక్షిణ తెలంగాణ ఇన్‌చార్జ్ చింతాబాబు కోరారు. మంగళవారం ముదిగొండలో నిర్వహించిన సంఘం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఈనెల 19న జరిగే చలో హైద్రాబాద్ కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరించారు. మండలాధ్యక్షుడు కొత్తపల్లి నరసింహ, మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు నాగమణి, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కర్ణ, ఉపేందర్, నరసింహ, కృష్ణ, నాగేశ్వరరావు, సంగయ్యలు పాల్గొన్నారు.

గ్రానైట్ వితరణ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో నిర్మాణంలో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఖమ్మం వెంకటసాయి గ్రానైట్స్ యజమాని లంకెల వెంకట్రామిరెడ్డి మంజుల, సుదర్శన్‌రెడ్డి స్రవంతి దంపతులు రూ.50వేల విలువైన గ్రానైట్‌ను వితరణగా మంగళవారం అందించారు. నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, రాగాల చంద్రారెడ్డి, సోమిశెట్టి శ్రీధర్, ఉబ్బల వెంకటేశ్వరరావు, రమేష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఎం నుంచి బహిష్కరణ

బోనకల్: మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు ఉమ్మనేని కోటయ్యను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు మంగళవారం ప్రకటించారు. మండల స్థాయి పార్టీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.